“ఏం....నువ్వు తీరుస్తావా? అంత గట్స్ నీకున్నాయా?” అలా ప్రశ్నిస్తున్న అతడివైపు ఒకక్షణం విస్మయంగా చూసింది.

పరుగున వెళ్ళి కిటికీ రెక్కలు మూసి రూమ్‌లోని ట్యూబ్‌లైటును ఆర్పేసింది

వంటిమీద చీరను నెమ్మదిగా విప్పుకుంటోంది ఆమె.

“నీ ప్రశ్నకు ఇదేనా జవాబు” అన్నట్టుగా వుందా దృశ్యం ఆమెవైపు అలాగే కళ్ళార్పకుండా, చలనరహితంగా చూస్తున్నాడు అతను

కొన్ని నిమిషాల్లో నగ్నంగా తయారైంది ఆమె

తన ఎదురుగా నిల్చున్న ఆమెలో అతడికి మోహం కనిపించడం లేదు.

“కమాన్ సిద్ధార్థ! మగవాడి కోరికను తీర్చడానికి ప్రపంచంలో ఏ ఆడదైనా ఒక్కటే” మసక చీకట్లో ముందుకు వస్తూ అంది ఆమె.

అతను నిజంగా మూగవాడైపోయాడు.

మనసుని, శరీరాన్ని అదుపులో పెట్టుకోడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాడతను.

సాధ్యం కావడంలేదు.

నెమ్మదిగా ఒకడుగు ముందుకు వేశాడు ఇద్దరి మధ్యా అయిదే అయిదు అడుగుల దూరం

వుంది.

సూటిగా తన కళ్ళల్లోకే చూస్తున్న ఆమె కళ్ళల్లోకి చూస్తూ ఆమె భుజమ్మీద చెయ్యి వేశాడు.

ఆ దేహపు స్పర్శ వెచ్చగా వుంది. అతని నరాల్లో డ్రగ్స్ మత్తు నింపుతున్న ఆకలికి, కాంక్షకు అతను బానిసైపోతున్నాడు.

ఆమె మనసులోని అనంతమైన ప్రేమ అతనికి గుర్తు రాలేదు గాఢంగా కౌగలించుకోబోయిన అతను-

అప్పుడే-

ఆ క్షణంలోనే మోగిన టెలిఫోన్ వేపు విసుగ్గా చూశాడు. అదే సమయంలో అలా మోగుతున్న ఫోన్‌వేపు భయంగా చూసింది

కంగారుగా రిసీవర్ అందుకుంది ఆమె.

“నిశాంతా!” ఫోన్‌లో విన్పించిన గొంతు వినగానే అమె వంటికి చిరుచెమట్లు పట్టేసాయి.

ఆ గొంతు దేశ్‌ముఖ్‌ది. ఆ గొంతులోని కఠినత్వానికి భయపడిందామె.

వెంటన తన భుజమ్మీదున్న అతడి చేతిని ప్రక్కకు తోసేసింది దుస్తులు కట్టుకోవడం ప్రారంభించింది

“ఎక్కడ్నుంచి ఫోన్?” సూటిగా ప్రశ్నించాడు అతను.

“ముస్సోరీ నుంచి అర్జంటుగా వెళ్ళాలి. నువ్వూ వస్తావా?”

“నేనా?”

“ఏం ...రాలేవా?”

నెమ్మదిగా అతడిలో మత్తు దిగుతోంది. అరగంట తర్వాత డ్రెస్సింగ్ టేబుల్ దగ్గర తల దువ్వుకుంటున్న ఆమె దగ్గరకొచ్చి నుంచున్నాడు అతడు.

“అయామ్ సారీ నిశాంతా! ఐ లవ్ యూ.”

ఆమె మాట్లాడలేదు. అద్దంలో కన్పిస్తున్న అతని ముఖంవైపు చూసిందామె.

*   *   *   *   *   *   *   *   *   *   *   *

“నీక్కూడా తెలీకుండా వారం రోజులు సిద్ధార్థ ఎక్కడ కెళ్ళాడు?” మహంత గొంతు పులిలా గర్జించింది ఫోన్‌లో.

ఆ స్వరానికి గజగజ వణిపోయాడు అనంతమూర్తి

“ సీ మిస్టర్ అనంతమూర్తీ! నేనెక్కడ ఏ మూలున్నా నా దృష్టి సిద్ధార్థ మీదే వుంటుందన్న విషయం నీకు తెలుసు. అతడికిచ్చిన స్వేచ్ఛ దుర్వినియోగమౌతోంది నాకు తెలుసు”

“ఎస్ చీఫ్......ఆ విషయం మీకు ఇన్‌ఫామ్ చెయ్యాలన్నంతలోనే” నసిగాడు అనంతమూర్తి

“ఏ విషయం ఇన్‌ఫామ్ చేద్దామనుకున్నావ్. అతడు ఓ అమ్మాయితో తిరుగుతున్నాడనా? అతను తాగి తందనలాడుతున్నాడనా? ఇడియట్.......నేను చెప్పిందేమిటి? నువ్వు చేసిందేమిటి?” ఆ సమయంలో తను ఎదురుగా వుంటే మహంత ఏం చేసేవాడో తల్చుకుంటేనే భయంగా వుంది అనంతమూర్తికి.

“జస్ట్ ఫన్ సేక్......కొంత రిలాక్స్‌డ్‌గా వుంటాడని......లోన్లీనెస్‌కి అతడిని దూరం చేద్దామని........జస్ట్ అంతే సర్” భయంగా చెప్పాడు అనంతమూర్తి.

“ఢిల్లీనుంచి నాకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. ఫోటోలు కూడా వచ్చాయి. అనుక్షణం అతడిని నీడలా తిప్పుకుంటున్న ఆ అమ్మాయి కేవలం ఒక అమ్మాయి కాదు. అతడితోనే ఎందుకు స్నేహం చేసిందా అమ్మాయి? ఆ అమ్మాయి ఖర్చుతోనే అతను ఢిల్లీలో ఎందుకున్నాడు? నీకు తెలీకుండా అతను ఢిల్లీ ఎలా వెళ్ళాడు? వెంటనే నువ్వు నాకు ఎందుకు ఇన్‌ఫామ్ చెయ్యలేదు?” జవాబు చెప్పలేక మౌనం వహించాడు అనంతమూర్తి

“తప్పుకి మౌనం పరిష్కారం కాదు. మౌనం జవాబు కాదు. అతడిని నీకప్పగించింది ఇన్నాళ్ళూలా కొన్ని కోట్లు ఖర్చు చేసి పెంచింది ఎందుకో తెలుసా?”

“ఎస్ చీఫ్......ఐనో చీఫ్.”

“[illegible] మిస్టర్ అనంతమూర్తీ! [illegible] నేనేం చేస్తానో తెలుసా?

చిరునవ్వు నవ్వుతాను. ఆ చిరునవ్వు విలువ ఒకడికి బిలియన్, ఇంకొకడికి ట్రిలియన్, ఇంకొకడికి క్వాడ్రిలియన్, ఇంకొడికి క్వింటిలియన్, సెక్సీటిలియన్, సెప్టెలియన్, ఆక్టిలియన్, నానిలియన్, డెసిలియన్.........మిస్టర్ మూర్తీ నీకు తెలుసా......డెసిలియన్ అంటే ఏమిటో" గర్వంగా ప్రశ్నించాడు మహంత.

(వెయ్యి మిలియన్లు ఒక బిలియన్. వెయ్యి బిలియన్లు ఒక ట్రిలియన్, వెయ్యి ట్రిలియన్లు ఒక ట్రిలియన్లు ఒక క్వాడ్రిలియన్, వెయ్యి క్వాడ్రియన్లు ఒక క్వింటిలియన్, వెయ్యి క్వింటిలియన్లు ఇక సెక్సిటిలియన్. అలాగే వరసగా వెయ్యి నానిలియన్లు ఒక డెసిలియన్ ...... సాధారణంగా బిలియనీర్ అంటే మహా కోటీశ్వరుడు కింద లెఖ్ఖ)

"తెలీదు సార్"

"డెసిలియన్ విలువ నీకు తెలీదు......డెసిలియన్ పవర్ నీకు తెలీదు డెసిలియన్ నా అస్థి విలువ. ఆ డెసిలియంతో సరితూగగలిగే వ్యక్తి ఎవరో నీకు తెలుసా?"

"మీ......రే...........చీఫ్" ఆ మాటకైనా మహంత కోపంచల్లారుతుందని ఆశించాడు అనంతమూర్తి.

"నో.......నేను కాదు.........సిద్ధార్థ.........సమస్త వ్యాపార ప్రపంచాన్ని నా కనుసన్నలతో శాసించగలిగే నేను ఒకే ఒక్కడి మనసెప్పుడూ గాయపడకుండా వుండటానికి చూసుకుంటాను. ఆ ఒక్కడూ ఎవడో తెలుసా?"

"తెలుసా సర్"

"ఎవడు?"

"సిద్ధార్థ!"

"ఎస్......సిద్ధార్థ......ది గ్రేట్ మహంత వారసుడు. మానవాళిని ఇవాళ శాసిస్తున్న కంప్యూటర్ ప్రపంచానికిచ్చిన వాడెవడో తెలుసా? డాక్టర్ అలాన్ ఎమ్. ట్యూరింగ్. నేను నా వ్యాపార ప్రపంచానికిస్తున్న అరుదైన హ్యూమన్ కంప్యూటర్ ఏంటో తెలుసా? సిద్ధార్థ."

ఒక్క క్షణం నిశ్శబ్దం.

ఆ నిశ్శబ్దంలో తనతో మాట్లాడుతున్న మహంత విశ్వసిస్తున్న ఊపిరి శబ్దాన్ని విన్నాడు అనంతమూర్తి.

"ఓ.కె.....ఆ అమ్మాయి డిటైల్స్ నాకు వెంటనే కావాలి. నెక్ట్స్.......ఈ నెల ఇరవై నాలుగున బొంబాయి జరిగే వెరీ వెరీ ఇంపార్టెంట్ బిజినెస్ మీటింగ్‌కి సిద్ధార్థ ఎటెంట్ కావాలి. ఎటెండ్ కావాలి. ఆ ప్రోజెక్ట్ పేపర్స్ నీకు అందాయా?"

"ఎస్ చీఫ్! జస్ట్ నౌ ఐ హేవ్ రిసివ్డ్" జవాబు చెప్పాడు అనంత మూర్తి.

"సిద్ధార్థ ఏం చేస్తున్నాడు?"

“నౌ .......డోంట్ డిస్టర్బ్ హిమ్........ఐ విల్ కాల్ హిమ్ లేటర్.......జాగ్రత్తగా చూసుకోండి” ఫోన్ పెట్టేశాడు మహంత.

ఒక్క అయిదు నిమిషాలసేపు తల పట్టుకుని కూర్చున్నాడు అనంత మూర్తి.

తనలో తను నవ్వుకున్నాడు.

“గుడ్ బై మిస్టర్ మహంత’ తనలో తను అనుకున్నాడు వెంటనే ఫోను రిసీవర్ అందుకుని బొంబాయికి ఫోను చేయడం ప్రారంభించాడు.

అయిదు నిమిషాల్లో దేశ్‌ముఖ్ లైన్లోకొచ్చాడు.

“హలో మై ఫ్రెండ్! హౌ ఆర్యూ? ఎవ్విరిథింగ్ ఓ.కె?” దేశ్‌ముఖ్ నవ్వుతూ పలకరించాడు.

“నాట్ ఓ.కె మిస్టర్ దేశ్‌ముఖ్! నిశాంత విషయం మహంతకు తెల్సినట్టుంది.......ఇప్పుడే ఫోను చేశాడు. అదేకాదు.....నేను మీ మనిషిననే విషయం తెలిసిపోకముందే మనమ జాగ్రత్త పడడం మంచిది” సీరియస్‌గా చెప్పాడు అనంతమూర్తి.

“రంగస్థలం మీద నుంచి తప్పుకుంటానంటావ్........ అంతేనా?” “ఎస్!”

“నో మిస్టర్ మూర్తీ! అరుదైన, అద్భుతమైన ఈ డ్రామాలో ఏ పాత్రను ఎప్పుడు ఎలా తప్పించాలో నాకు తెలుసు. నా పగ చల్లారనిదే ఈ రంగస్థలం మీదకు తెర రాదు. నేను సృష్టిస్తున్న భహయంకరమైన ప్రళయాగ్నిలో మహంత ఆస్థి,పరువు, వ్యక్తిత్వం మలమలమని మాడిపోనిదే నా ఆక్రోశం చల్లారదు. అంతవరకూ నా ఫ్రెండ్‌వైన నువ్వు నీ ప్రాత్రను నిర్వహించాలి. తప్పదు” ఒక్కొక్క మాటా అగ్ని బాణంలా దేశ్‌ముఖ్ గొంతులోంచి దూసుకొచ్చింది.

“సిద్ధార్థ మొట్టమొదటిసారిగా బిజినెస్ డెలిగేట్స్ మీటింగ్‌కి ఎటెండ్ అవుతున్నాడు” చెప్పాడు అనంతమూర్తి.

“అతనితో నువ్వూ వెళుతున్నావా?” అడిగాడు దేశ్‌ముఖ్.

“మీరేం చెప్తే అలా చేస్తాను”

“అతనితో నువు వెళ్ళడం లేదు........నిశాంత వెళుతుంది. ఓ.కె?”

“ఈ పరిస్థితుల్లో నిశాంత.........”

“కథ క్లైమాక్స్‌కి వస్తోందనన విషయం మరిచిపోకు. అలాగే అతను తనతో నిశాంతను తీసికెళ్లాడన్న విషయం పాపం మహంతకు తెలియాలి. అండర్ స్టాండ్?”

“నన్నే చెప్పమంటారా?” బెరుగ్గా అడిగాడు అనంతమూర్తి.

“సిద్ధార్థ, నిశాంత ఫోటోలు పంపింది నేనే. రెండోసారి ప్రోగ్రెస్ నువ్వు ఫోను చేసి చెప్తేనే బాగుంటుంది కదూ? అంచెలంచెలుగా స్లో పాయిజన్‌ని మహంతకు ఎక్కించాల్సిన టాస్కు నువ్వేసింది గుర్తుంచుకో. ఓ.కె.”

దేశ్‌ముఖ్ ఫోను లైను కట్ అయింది.

అనంతమూర్తి గాఢంగా నిట్టూర్చాడు-మహంతని కలుచుకొని భయపడిపోయాడు.

*   *   *   *   *   *   *   *   *   *   *

యంగ్ ప్యాలెస్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో వున్న స్పెషల్ హేలీ పాడ్ ముందు కాంటెస్సా కారాగింది.

అందులోంచి దిగిన సిద్ధార్థ కళ్ళు నలువేపులా వెతుకుతున్నాయి. పక్కనే మంచున్న అనంతమూర్తి సేపు చూశాడతను.

"నాకోసం ఎవరైనా వచ్చారా?"

"లేదు సర్......ఎవరూ రాలేదు" జవాబు చెప్పాడు అనంతమూర్తి.

చేతి వాచీ చూసుకున్నాడు సిద్ధార్థ.

అదే సమయంలో మెయిన్ గేటు ముందు ఆగిందో వ్యాను. ఆ వ్యానుని, ఆ వ్యానులోంచి దిగుతున్న నిశాంతను చూడగానే అతని కళ్ళు ఆనందంతో మెరిశాయి.

"మీకు అసిస్ట్ చేయడానికి మిస్టర్ ముఖర్జీని పంపుతున్నాను" చెప్పాడు అనంతమూర్తి.

"నో మిస్టర్ మూర్తీ! ఐ డోంట్ వాంట్ ఎనీ అసిస్టెన్స్. నాతో పాటు నా ఫ్రెండొకరు వస్తున్నారు" వడివడిగా తనవేపే వస్తున్న నిశాంతను చూపిస్తూ అన్నాడతను.

అనంతమూర్తి నిశాంతను స్పష్టంగా చూడటం అదే మొదటిసారి. ఏదో చెప్పబోయి ఆగిపోయాడు.

నిశాంతను చూసి 'ఫైవ్‌మినిట్స్ లేట్" పలకరింపుగా అన్నాడు సిద్ధార్థ.

"ముస్సోరీలో వాచెస్ నెమ్మదిగా నడుస్తాయ్.......ఎందుకో తెలుసా? మంచు వలన" జోగ్గా అంది నిశాంత.

అంతలో ఎయిర్‌క్రాఫ్ట్ కెప్టెన్ నీలధర్ విష్‌చేసి తనను తాను పరిచయం చేసుకున్నాడు.

"ఏమిటి? ఎయిర్‌క్రాఫ్ట్ కొత్తగా కనిపోస్తోందా?" దూరంగా..........హంసలా మెరిసిపోతున్న విమానంవేపు చూస్తూ అడిగాడు సిద్ధార్థ.

"మీ కోసం స్పెషల్‌గా బెంగుళూరునుంచి తెప్పించాం సర్" చెపుతున్నాడు కెప్టెన్ నీలధర్.

"తనేజా ఎయిరో స్పేస్ అండ్ ఏవియేషన్ లిమిటెడ్ కంపెనీ.........కొత్తగా మార్కెట్లోకి రిలీజ్ చేసిన జనరల్ ఏవియోషన్ ఎయిర్‌క్రాఫ్ట్ సార్ యిది దీన్ని పి-68 అంటాడు. సెవెన్ పీటర్ సిస్టమ్ ఇంజన్ దీని స్పెషాలిటీ" మిగతా టెక్నికల్ డిటెయిల్స్ చెపుతూ ముందుకి నడుస్తూ న్నాడు కెప్టెన్ నీలధర్.

ఎయిర్‌క్రాఫ్ట్‌లోకి అడుగు పెట్టాడు సిద్ధార్థ ఆ వెనక నిశాంత.... డోర్ క్లోజ్ చేసి తన సీట్లో

కూర్చున్నాడు కెప్టెన్ నీలధర్.

ఇంజన్ స్టార్టయ్యింది.

"ఈ ఎయిర్‌క్రాఫ్టుకిమామూలు విమానాల్లా పాడ్స్ అవసరంలేదు సర్. టేకాఫ్‌కి మట్టి నేలయినా, పచ్చిక నేలయిన యిబ్బంది లేదు. అలాగే లాండింగ్‌కి కూడా" నీలధర్ చెపుతున్నాడు.

విమానం నెమ్మదిగా పైకి లేచింది.

గాల్లో గింగురులు కొట్టి ఆకాశంలోకి దూసుకుపోయింది.

* * * * * * * * * * *

సరిగ్గా అదే సమయంలో........

ముస్సోరీ నుంచి బొంబాయిలోని దేశ్‌ముఖ్‌కి ఓ ఫోన్‌కాల్ వచ్చింది.

"ఇప్పుడే ఎయిర్‌క్రాఫ్టు ముస్సోరీలో బయలుదేరింది సార్! మీరు చెప్పినట్లుగానే అంతా చేశాను."

"ముస్సోరీ నుంచి బొంబాయి చేరడానికి ఎన్ని గంటలు పడుతుంది?" అడిగాడాయన.

"టూ అవర్స్ సార్"

"టూ అవర్స్........" ఆలోచనలో పడ్డాడు కొద్దిసేపు ఆయన.

"జర్నీలో ప్రాబ్లమ్ స్టార్ట్ కావడానికి ఎంత టైమ్ పడుతుంది?" మళ్ళీ అడిగాడాయన.

"సరిగ్గా తొంభయ్ నిమిషాల తర్వాత" చెప్పాడా వ్యక్తి.

"ఆ విషయం కెప్టెన్‌కి ఎంతసేపటికి తెలుస్తుంది.?"

"మరో ఏడు నిమిషాల తర్వాత."

"గుడ్!" ఈపాటికి నీ రెమ్యునరేషన్ చెక్ రూపంలో నీ టేబుల్ మీద వుంటుంది" సంతృప్తిగా నవ్వుతూ ఫోన్ పెట్టేశాడాయన.

* * * * * * * * *

అదే సమయంలో రూమ్‌లోకి ప్రవేశించాడు పి.ఎ. సుభాష్‌చంద్ర చేతిలో నేషనల్, ఇంటర్నేషనల్ పేపర్స్‌తో...........